8647

శ్రీరస్తు.

చంపువిరాటపర్వము.

శ్రీవెలుగోటి ముద్దుకృష్ణయాచ

భూమీంద్రప్రేరణంబున

బిరుదరాజు - శేషాద్రిరాజకవిచే

విరచింపఁబడి

శ్రీవెంకటగిరి పురస్థాపితంబగు

శ్రీకాశీవిశ్వనాథ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడిప్రకటితంబయ్యె.

౧౮౯౫ - సం॥ ఏప్రిల్ నెల.

విన్నపము.

శ్రీమద్దిగంతర లసత్కీర్తి విస్ఫూర్తి విభాసురానంతభట్టకృత సంస్కృత చంపుభారతాంతర్గత షష్ఠసప్తమస్తబకద్వయంబు శ్రీమదనంతధైర్యస్థైర్య గాంభీర్యచాతుర్యౌదార్య చర్యులును శ్రీసర్వజ్ఞకుమారయాచ మహీమండలాఖండల కుమారవర్యులును సుజనావన ధుర్యులు నగు శ్రీముద్దుకృష్ణయాచేంద్ర చంద్రుల ప్రేరణంబునఁ దదాస్థాన కవీంద్రుండు నుభయభాషా భూషణుండు నగు బిరుదరాజ శేషాద్రిరాజుచే యథాశ్లోకంబుగ దెనిగింపబడి సకలసుకవి కౌతుకదాయకంబై చంపువిరాటపర్వనామంబున విరాజిలుచున్నదిగాన విచక్షణులు దీనినీక్షించి గుణంబులుగఁణియించి దోషంబు లున్నచో వాని నింపుగ సవరింపుదురని [illegible]తులంబుగ నుతులు గావించుచున్నాఁడను.

ఇట్లు,

సుజనవిధేయుడు,

బిరుదరాజ - శేషాద్రిరాజు.

శ్రీరస్తు.

చంపువిరాటపర్వము.

శ్రీరాధాకుచకుంభసంభరితకాశ్మీరంబు రోదేశముం
దారూఢిన్వాలుఁ గొందఁగా నపుడు సంధ్యారాగసంక్రాంతి
వి। స్తారాంభోదము భంగి లోకులకు మోదంబుబ్బఁగాఁ
జేయునా। కారుణ్యాకృతి కృష్ణుఁడేలుఁగడువేడ్కన్ మము
కృష్ణప్రభుఁ॥

ఉ॥ ఆడఁడసత్యపున్నుడుగు లాహవభీతులఁ గ్రొం
ష్పిచేఁ। జూడఁడు స్వప్నమందయిన జోఁరులజారుల
మఱ దూరులం। గూడఁడు తన్ను భక్తి మెయిఁ గొల్చెడు కో
విదకోటి నెప్పుడు। స్వీడఁడు ముద్దుకృష్ణపృథ్వీపతి సాటి
లారె భూపతుల్॥ (౧)

సీ॥ చండబాహాసము గండకోదండోగ్ర కాండఖండి
తవైరిమండలుండు। నతివిహాషకళా చతురతాజితసుర
క్షితిభవాంచితల సద్వితతయశుఁడు। హృద్యసన్నిరవద్య
విద్యాధనానూన సద్యఃప్రతీతిసంపద్యుతుండు। నక్షీణదు

భిక్షుకుక్షిసంరక్షణా దక్షదీనావన దీక్షితుండు । సరసవె
లుగోటి ముద్దుకృష్ణప్రభుండు । హితపురోహిత సత్కవి
పరితతిగొలువ । నాంధ్రభాషావిరచిత రామాయణంబు
మించు వేడుకతోడఁ బఠించుచుండి॥

మ॥ ఒకభూమీసుర పుత్రుఁగాంచివినుమీ పుత్రా కావ్యా
సముల్సిద్ధితో । నకలంకంబుగ నభ్యసించితివె పద్యంబొం
డనీవైననే । ర్పుకడు న్మించఁగఁ జెప్పుమీయనఁగఁ జంపూ
భారతశ్లోకముం । బ్రకటించె న్ద్విజసూనుఁ డందురసభావం
ముల్విరాజిల్లఁగన్ ॥ (౪)

క॥ అదివినిముదముననుఁగని ।
సదయుండై లోకులెల్ల సంస్కృతవాణిన్ ।
న్నదినెఱుఁగరునీవాక్సం ।
పదఁ దెలుఁగింపుము విరాటపర్వంబిందున్ ॥ (౫)

అనిమఱియును॥

క॥ కంకణముసు[illegible]యా ।
లంకృతులూర్మికలూమ[illegible]రియు లసితద్యుతిభా ।
గాంకవము లొసఁగికృతినిమ ।
దంకితముగఁ జేయుమనుచు నాజ్ఞయొసఁగినన్ ॥ (౬)

చ ॥ కలరుగదామహాకవులు కావ్యరసజ్ఞులలంకృతిప్రి
యు। ల్కలరుగదాధ్వనిజ్ఞులు నఖండపురాణకథానిధాన
ము। ల్గలరుగదాధరిత్రి బహులక్షణ పండితులైనవేఁడు
న। న్నలఘునిఁజేయఁగాఁ దివిరెనంచుఁ దలంచి రచింపఁ
బూనితిన్॥ (౭)

కథాప్రారంభము.

క ॥ పెరవేసంబులఁదుదివ।
త్సరముగడపఁదలఁచి పాండుతనయులురవిభాం।
డరచితపోషణులగునను।
చరులన్ద్వైతాటవిన్వసజింౘిరొగిన్॥ (౧)

సీ ॥ అంతవారలుజఠరాగ్నిశమార్థమై వారిధినీరెల్లఁ
గోరుచున్న। కుంభజువిషమవాక్కులఁగలంగఁగఁజేసి కో
పసంభూతతచ్చాపమునను। నీడుపనిమేనితోఁ బొడసూ
పునహుషుని నుత్తరప్లవములఁ జిత్తమలర। శాపాబ్ధిదా
టించియాపాటుగనితన దురపేక్షఁ బడచినతరుణితోడ।దా
రుణాత్మీయతేజంబుదాఁచునేర్పు। గొనెదుతలఁపున ననవి
రటునినగరికిఁ। గొంచెమెడయైనకాటిలోమించునట్టి। జ
మిప్రమానిని జేరంగఁజనిరిపెలుచ॥ (౨)

సీ॥ ఇంకఁ బాంచాలతనయకు నెగ్గు సేయు
చకులనెల్లఁ గూల్పఁ దగినతలంబు।
గాలుమనునిచ్చననఁగఁ గుంతీతనూజు।
ఁడచటఁ జాఁడిల పిత్రువన మొందిరప్పుడు॥

సీ॥ దానినడుమ నెలుంగుకృశానుఁబోలు
నాయుధమ్మునుజమ్మినింపారనునిచి।
యుత్తరవేషంబు కరణిఁనుచ్ఛ్రితపతాక।
మగు విరటుపట్టణము వారలందరంత॥ (౪)

క॥ లలినుత్కర్షనికషణం।
బులుదనసమబుద్ధిఁజూపు పోల్కి శమనజుం।
డిలఁబరమహంసతంగని।
యులసత్కంకత్వమప్పుడొందెనరుదుగన్॥ (౫)

ఉ॥ వాసవికట్లుమున్న యతిభావము వేఁడోకకాంతఁ
గానఁగాఁ। జేసెనుధర్మసూతికిని జేడియనొక్క తెఁగూ
ర్చియిప్పుడు। ద్భాసితరీతినాకిఁక సపత్నినొసంగునొలాఁ తి
దానినం। చీసునయాజ్ఞసేనికియ తీరుఁబతింగనఁగ ల్గెశంక
యున్॥ (౬)

గీ॥ దండకాషాయములును గమండలువును।
సారెకునుమోవిగదలించు జపముదారు।
విమలపాదుకలొసఁగంగ శమనసుతుఁడు।
గొలువునందున్న విరటుఁగన్గొనఁగనరిగె॥ (౭)

క॥ కనుఁగొనివిరటుండద్భుత।
వినయంబులలేచి భిక్షువిభుపాదరజం।
బునునుదుటనామహాత్మునిఁ।
దనసింహాసనమునందుఁదగఁజేర్చి వెసన్॥ (౮)

గీ॥ వసుధదుర్వారగర్వంబుఁగసిమసంగు।
వాయుజుఁడుద్రౌపదినిగోరి వాయుసూతు।
పాణివాతముగొనుపూనిఁబ్రబలినట్లు।
పరఁగ దర్వీకరతసూద భావమంచె॥ (౯)

గీ॥ అర్చనీయుఁడంబ్రిడి యసుఁగునేథములసం।
తతముతృప్తిఁజేయఁ దలఁచినట్లు।
సూదుఁడైనవాయు సుతుఁడుచ్ఛ్రిత్తోరావ।
పాణియైవిరాటుపజ్జకేగె॥ (౧౦)

క॥ జంగమకులగిరిశృంగమ।
నంగంబవమానసుతుఁడు నడువఁగనపుడు।

త్తుంగవిరాటపురక్షితి ।
యుంగీచక వామభుజము నదరవడివడఁ కెన్ ॥ (౧౧)

క ॥ వానింగనిమ త్స్యేంద్రుఁడు ।
బానసమునవారి కెల్లఁ బతిఁగావింపం।
గానతఁడువింతవంటల ।
భూనాయకునకుముదంబు పొదలఁగఁ జేసెన్ ॥ (౧౨)

చ ॥ పొలఁతితనంబున న్మెలఁగఁ బూనినవీరులునిందసే
తురిం । పలరగఁబుం స్త్వముంగనిననంతిపురంబున నుండ
రాదటం । చెలమినవశ్యభావ్యమునిజేష్టముఁబేడితనంబుఁ
బూనియు । బ్బలరిపుపట్టిమత్స్యనర పాలునిసన్నిధిఁ జే
నయ్యెడన్ ॥ (౧౩)

చ ॥ అరయఁగఁ జందనాద్రిమరు దంకురమద్భృతచం
చరీకఝుం । కరణమునూనికానలతి కాతతికాటలునేర్చు
పోల్కిన । వ్విరటుని యింటనుండికురు వీరుఁడు తాళము
కేలఁబూనిత । న్నరపతికన్యకాది లలనాతతికాటలునేర్ప
నేర్పునన్ ॥ (౧౪)

క ॥ నాదుధ్వజాంకమునామం ।
బీదారదాల్చెనని ప్రీతి నృపుమ్రోలంగా ।

లూఁ దినమరుఁడననకులుం ।
డాదరమునఁ మ్రొక్కె మాత్స్యుఁడగుజనపతికిన్ ॥ (౧౫)

క ॥ అనకులుఁజూచువేళన్ ।
మానవపతి రెప్పపాటు మైకొల్పక స్వా ।
నూనతర మత్స్యరాడభి ।
ధానముగావించె సఫలతాకలితముగన్ ॥ (౧౬)

క ॥ కరిఁగేలం ధరియించిన ।
శశికులమండనుని శత్రుజనభీకరునిన్ ।
గుశలమతిమందురకునత ।
నిశుభప్రదుఁడంచు రాజు నేతంజేసెన్ ॥ (౧౭)

గీ ॥ కొలఁదిదివసములనెయలరంగసిదిమాదు ।
కానరామినింకఁగడకుఁదోలు ।
ననుచు నెఱిఁగినట్లుచనిసహదేవుఁడ ।
వ్వారటుగోగణంబునరసిమేపె ॥ (౧౮)

క ॥ పురవాసాళ్థముచన్నిన ।
వరవనదేవత యనంగఁబొల్తదియొగుఁ ।
న్వారియనదంతపుదూర్వైన ।
కరమునఁగౌనివిరటుఁపురముగ్రక్కునఁజేరెన్ ॥ (౧౯)

గీ ॥ అలరసైరంధ్రివేషంబుకలిమిద్రౌప।
దికినిగులహీనతనునాసుధేష్ణకట్టి।
బాపవతిఁజూడనెంతయునాఁపరాని।
దానవల్లనుపలవంపుగాననయ్యె ॥ (౨౦)

గీ ॥ అతులమధులక్ష్మికాననక్షితురఁబోలెఁ।
వెలిసిసకలాఖిలాల్లనద్మ్యశ్యములను।
దిలకములమత్స్యశుద్ధాంతజలజముఖుల।
ననుదినంబునుగై సేసెయాజ్ఞసేని ॥ (౨౧)

సీ ॥ పదపడిస్వవశయై పాంచాలకన్యక కంకతాదర ణంబుఘనముగాఁగ। నమితరసోత్పాదనము సేయఁబూనించ శోభానాటనపరిమప్రబలుచుండ। నతులగంధర్వ కులాశ్రయంబుచెలంగ లలితగోత్రాంతరకలననెగడ। సైదుఃఖం గులరూపమందివల్లభులేవురును సరవలరంగననుకరించె। యమసుతుండింక వానిచే నఖలశేఖ। సంఘములకువి నాసమొసంగుమాడ్కి। మత్స్యజనపాలుతోడఁబల్లూలు గూడి। యక్షములయందునావృత్తినాచరించె ॥ (౨౨)

చ ? పనివడిఁయిట్టు లుండునెడ వారల కృత్యములెల్ల

ము చ్చియూ। జనపతివృద్ధతన్ప్రౌడము చందమునందలయూఁ
చిసాకెకు। న్నానసిబహూకరింపఁగురుముఖ్యులు కష్టము
లెక్కొలుంగర। ట్లనుపమతత్స్వరూపమిసుమంతయు లో
కులెఱుంగరైరట౯ ॥ (౨౩)

వ ॥ తరువాతఁ గుసుకులాధమకరపరిక్లేశకష్టంబునం
బోలెఁగసట్టుపట్టినపుట్టంబుగట్టి నఖరరజనికర పరంపరా
పరిభజన వాంఛనోయనమీగాళ్ళపైఁ గ్రేళ్ళుఱుకుసుందర న
యనేందీవరంబులు వెలుంగసరోరుహాశంక వెంబడినరు చెం
చుమరాళంబు చందంబున నున్నయగు వెండిగిన్నెకరం
బునసిరిగుల్కరాసతి పనుపున నాసవంబున కై వాసవ
నివాసంబున కెనయగు నిజవాసంబునకేతెంచిన పాంచా
లకన్యంగాంచి పంచశరసంచలితధైర్యుండై క్రించుఁదనం
బున మంచంబుడిగి తలవంచికొని కీచకుండాచంచలాక్షికి
ట్లనియె ॥

గీ ॥ మగువనీదుపాదమాదర్శవపొఱఁగిన।
మున్నికేతనంబువన్నెకెక్కె।
నీకటాక్షమింతసోఁకినకతననే।
నతుల్భాగ్యశాలినైతినిపుడు ॥ (౨౪)

గీ ॥ ఇచటికిట్లువచ్చి యెలమిగుబ్బలిమీఁద ।
నన్నునునిచి తీవునాదుపూర్వ ।
సుకృతలక్ష్మికిపుడుశోభనవైజన ।
నంబుగాఁగనీదినంబుదలఁతు॥ (౨౫)

ఉ ॥ మాలినినీదుపేరు కచమండలినేలోకో సార్థక
త్వముఁ । లీలవహింపదయ్యేను భళీతెలిసెన్నిడుదైన నీ
దుకే । శౌర్పిని దద్విలోమనిఖిలాక్షర సంజనితార్థ మె
ప్పుడు। న్మేలగు మండనంబగుచు మించెడుగావున నోత
లోదరీ ॥ (౨౬)

గీ ॥ అబలనీబాహువుల యందనంగదత్వ ।
మునకుఁగారణములు రెండుడనరుచున్న।
వందునొకటి లావణ్యమగునునికట ।
మన్యకారణ మదిదెలియంగరాదు ॥ (౨౭)

క ॥ ఇలనెవ్వఁడేని యంగవి ।
కలుఁడైననరమ్యుఁడౌను గంజేక్షణామి ।
కిట్టలి మధ్యహీనవయ్యె ।
భళిమంజులమూర్తిఁ గానఁబడియెదుమాకుఁ ॥ (౨౮)

క ॥ చిగురును గాదీవాతెఱ.।

మగువరోపనడంబుగాదు మహింబింబమేని ।
మొగమెన్నఁ జంద్రుఁడగుటన్ ।
సగబింబముచంద్రునకును నైజముకాదే ॥ (౨౯)

గీ ॥ కొమ్మనీమోముకొలనిలోఁదమ్ములందు ।
మున్ను సృజియింప మఱచినజన్నిగట్టు ।
కడఁగిచింతించివాని చెంగటనుహంస ।
పాదమును వ్రాయనదిగానబడెడినిపుడు ॥ (30)

క ॥ నీపొక్కిలినూతిదరిన్ ।
గాఫురముగనుండు నపుముగనఁబడదయ్యెన్ ।
గాసముతీరమ్మనిశము ।
ప్రాపుగవసియించువాఁడపాయముగనఁజే ॥ (3౧)

ఉ ॥ ఈయెడవక్త్రచంద్రు భజియించెడు లాభముగ
ల్గిలగ్నమా । రేయిత్రియామబోలె వివరింపగముప్పిరిగొ
న్నవేణినో । తోయజరాజగంధి కడుదుఃఖకరంబుగ దా
ల్చెదెవ్వనిం । గాయజభీక రాస్త్రములఁగండవియుక్తని
జేసితకటా ॥ (3౨)

గీ ॥ ఉగ్రదహ్యామాన విగ్రహస్మరధూమ ।
కలుషయోతదీయకాంతపోల్కి ।

తోయజాక్షి రేణు ధూసరనయ్యునా ।
మనముగోని యెదీవుమాటలేల ॥ (33)

క ॥ ఈనిజన దేశంబున ।
భానుతబింబోష్ఠి నిన్నుఁ బో[illegible]నగనా [illegible] ।
[illegible]నుగననంగశరాసం ।
[illegible]నాహతునన్ను గావఁ[illegible]తెలియుదినీకుర ॥ (3[illegible])

వ ॥ ఇవ్విధంబున వల[illegible]కని ములుకులకులుకుఁ జకుపలు కులాలించి హృదయచమ్మక షట్ప్రాయమానమనవికా రస్తైం [illegible]ద్రుపదనందనకన్నుల విం[illegible]వంటముక్కు[illegible] [illegible]న్నెలయగు సుడంపునసతిసిత[illegible]న్నిరి[illegible] ॥

చ ॥ అనఘుతిరావరోధ జలజా[illegible] [illegible]ంచెదనీఘన న్నునీ । యనువునసీచజాతి మలినాంగని గోరుటనింద్య మవ్యోనె।మ్మనము చెలంగ గల్పసుమమంజపులన్వి హారం మబంభరం । బెనయుర్మ శానసంగతమహీరుహవల్లరిం గో [illegible]ంచునే ॥ (3[illegible])

గీ ॥ చేరిబల్మిఁ బతివ్రతగోరువారి ।
చిత్తచపలత యిష్టార్థసిద్ధికన్న ।
మున్నుగా వారికత్యయమునునొసంగుఁ ।

గానబరుసంపుపలుకులుమానుమయ్య ॥ (౯౬)

క ॥ తనశోభబాణసంఖ్యయు ।
నెనయఁగవహించుతురనుచు నీప్యణంబోల
న్నెనుమరుఁడునాదుపతులగు ।
ఘనులంగంధర్వవరులఁ గడుబాధించుఁ ॥ (౯౭)

క ॥ ఉరుబాహుబలురుమగఁటిమి ।
నెరయంగాఁబరు లవలననిజరూపంబు ।
స్థరితనగునన్నుఁగృపతో ।
నిరతమురక్షింతురయ్య నెఱినాదువిభుల్ ॥ (౯౮)

క ॥ కావునవామాధ్వమున ।
న్నీవిటుల మెలంగితేని నెఱికోపమున ।
న్నావిభులు దక్షణంబగు ।
త్రోవన్మెలఁగింతు రయ్యధ్రువముగనిన్నుఁ ॥ (౯౯)

గీ ॥ ఇటులబల్కుచున్న పటుశేముషీమతి ।
మహితపాండవేయు మహిషినంతఁ ।
చకుండుపేర్మినేచిస్వమానస ।
వృత్తికరణిఁబ్రతినివృత్తిఁజేసె ॥ (౧౦౦)

గీ ॥ పాఱుద్రుపదుపట్టిపదములుసుదృఢవి

క్షేపణమున నెఱుపు జెందినట్టు।
లపుడు సూతపుత్రున కులుగిన్క చేఁ।
బొగరుచాయనొందె నగణితముగ॥ (౪౧)

క॥ ఎంచక పఱవగ నాతఁడు।
పాంచాలిం గొప్పవట్టి పడవైచి భువి।
న్వంచననుత్యమవిశ్రా।
మాంచితకరపాదయుగళి నవమానించెన్॥ (౪౨)

క॥ తాడనభయముననసనఁద।
న్నాడి నొకటఁడాఁగె సంజ్ఞ నలిదూరముగా।
వాఁడు సనవెడలి తడవుగ।
నోడుచుగనువిచ్చి దైవమోర్చునె యతనిన్॥ (౪౩)

వ॥ అంతనల్లనలేచి ధరాపరాగనైల్య పిహితగావున వాస రాచ్ఛాదిత మహౌషధి తెఱంగున నెడసినముం గురులు గలదిగావున సుడిగాలిఁ బొడవుసెడిన వాలకదంబంబుగల సవరపు మెకంబు పోల్కి సూతకులదేశంబునకు నూతన పరిభవమేతి బాధంబోలు కన్నీరు నించుచుఁదన్ను మక్కువఁగావనెక్క డనేనియు దిక్కులేమినా దుపద నందన మంద మందగమనంబు సేనృప

ఫీతవేళాక్కుఁ జోననుఁ బెట్టుమయ్య ।
పుడమినజ్ఞాతవాసాప్తి పొడమియున్న ।
నీలమదిరక్ష్యమాఁగులపాలికలకు॥ (౫౨)

ఉ॥ ఇప్పగిదిన్వచించు జలజేక్షణపల్కుల నాలకించి నన్ । గొప్పకనుంగవన్ స్వపన గుంభిత లోహిత మిబ్బడింపఁగా । నప్పుడు నిర్గళద్బహు దృఢాక్షుర మర్దన శంకనోయనన్ । దప్పకమారుతాత్మజు రదచ్ఛదమ్ము టైపడంకెసారెకున్॥ (౫౩)

శా॥ మేలైమించఁగ నాహిడింబబకుఁ గిమ్మీరున్ జరాసంధుని । న్నేలం గూల్చి త్రపాబ్ధి దాటెదుబలా నింద్యోగ్రదోర్యష్టికిన్ । బోలంగీచక నాశనోద్యమము వేపుట్టించియద్దానినీ । వేళన్నిక్కముముంచెదీవుధరణీడ్బృందంబునిందింపఁగన్॥ (౫౪)

చ॥ కదనమునందు శత్రుజన కాండము గండడఁగించునట్టినా । గదయటు లుండుఁగాక పెనఁగంగఁదొడంగితినేనివేల్పుఱేఁ । డదరితొలంగుఁగంజభవుఁడక్కటభీతిలి పాఱుఁగేశవుం । డెదురయినిల్వనేరఁడు మహేశ్వరుఁడైనబలాయితుండగున్॥ (౫౫)

క॥ ఆపగిదిమైనఁగీచకు ।
నేపడఁపకయుంట యుక్తమే యల్పుంపై ।
చూపడిన సతీద్రోహము ।
హాపురుషులకెల్ల వధ్యుఁడగు నిక్కము గాదే॥ (౫౬

వ॥ కలికీపలుకు లేల యాలింపుము.

గీ॥ అతని నెత్తురు లెత్తుక నంఘ్రియుగళ ।
నష్ఠిచూర్ణంబు కర్పూరముగ నుండు ।
నపయశఃకజ్జలము నతఁ డలందుననిచ
లలితమద్వీర్య లక్ష్మి నలంకరింపు॥ (౫౭

గీ॥ వీరలక్ష్మి నిట్లలంకారమేను ।
చేయఁగాఁ గాంచి నిజముగఁ బోయి జాలి ।
వ్రాలి సైరంధ్రి కాచారకేళి సైన ।
సన్ను నుసరించువానిఁ గనన్ను నన్ను॥ (౫౮

చ॥ అలరఁగ నిప్పు డపుడని యంచదపాంగవిలాసపు
లములు ల్లలయఁదనంత నేపాడము మూఁడ్కదరస్మిత పూర్వ
వాణినా। ఖలునకు నాట్యశాలయ డెగాటపుక్రీడకు నర్హ-
భూమియై । యలవడునంచుఁ జెల్పు హృదయమ్మున నమ్ము
ననమ్మదాంధుఁడుఁ॥ (౫౯)

..ందిరంబునఁ రుగు దెంచిన ॥

క॥ అన్న శిన సేత్రఁగనియం ।
దున్న జనులుతత్ప్రవృత్తిగాంగి నెఱుకపడక ।
..న్నె రునించిరంచఱు ।
..న్న గనాకమాటనైనఁ బల్కరుభీతిక ॥ (౪౪)

చ॥ అగణిత మేసుసంవృతమహాద్రివలెంబొగసోఁకఁ
..ద్భరం। బగువసనంబుదాలిచి మహానసమందు శరా..
..ంపుగా। నెగ..దింపుగాఁగ శయనించినమారుతసూ
..ఁ..రిన। మ్ముగువయు సంజప్రొద్దుక డమందగతిక జనె..
..మందుచుక ॥ (౪౫)

చ॥ ఉరువడినప్పుడీ ఘూర్ణమగు నూరుపుఁబుచ్చుచువా
..యు నూనుచెం। తరమణి నిల్చియుండు తఱిఁ దట్కచని
..కశ దప్రురాజస త్వరముగ మేనసోఁకిన నతండటునిద్దు
..లేచిచూచియో। తరుణియిదేల దుఃఖమన ద్రౌపదిచె
ప్పఁదొడంగె దీనయై ॥ (౪౬)

గీ॥ నీచకీచకు పిద్దుఁడు నెఱులుపట్టి
నన్ను మోఁదంగనిప్పుడు నాదుదుఃఖ।
మేమియందునపత్రప యెట్టులుండు ।

వీరపత్నిత్వగర్వమువీడ దెట్లు ॥ (౪౭)

క ॥ విరటునికొలువునదుఃఖము ।
నెరయంగానేను మొఱగ నిక్కపుయతినై ।
పరగినక్రియధర్మసుతుం ।
డరుదారనుపేక్షసేసెననిలకుమారా॥ (౪౮)

గీ॥ పుడమినేన్నుబ్రతుక భోగింపఁడాతండు ।
నిహతనైనభోగనిపుణుఁడౌను ।
బాద్యశేచ్ఛకంకతన్గొన్నవానికి ।
శుభకరంబుగాదె శూరవర్య ॥ (౪౯)

క॥ అతనియనుజ్ఞామార్గము ।
చతురమతిఁదాటవీవు సతతముగానన్ ।
గతిలేనిదాననగున ।
న్నితరులుతలపట్టితివియ నిదితఱియయ్యెన్ ॥ (౫౦)

గీ॥ ఇతఁడుదుశ్శాసనునికన్న నెక్కుడైన ।
మంతువొనరించె నిఁకబిల్కుమార్పవేని ।
యాదిదుశ్శాసనునిఁజంపి మోదమిడిన ।
వేఁడితోడనప్రాణము ల్విడుచుదాన ॥ (౫౧)

క ॥ వీఁడుబలవంతుఁడనుచు నీవోడితేని ।

గీ ॥ అందునొయ్యనఁ జేరి తల్పాంతసీమ ।
నందియున్నట్టినీకుశుద్ధాంతజనుల ।
సుందరాననములుమఱిఁజూడకుండఁ ।
గ్రీడగావింతుబలుమఱు వేఁడనేల ॥ (౬౭)

వ ॥ ఇవ్విధంబుననొడువు నప్పువ్వుఁబోఁడి పలుకు కురుజు తేనె కుంభెరలై నశ్రవణ పుటంబులు నెలమికడలి నీటి మానిసినీటునహృదయంబునుం బొదలుచుండఁగీచకుండు బ్రేమందనగీమునకుం జనినలుగు చెలువు వెలయందానం బాడి లోపలంబోలె వెలుపలనవలిప్తుండై యుండెనప్పుడు దనతనయుని ప్రజావతికామితంబు సమకూర్చుతలంపునం బోలె వనజహితుండుతడయక పడమటికడలిం బడిన మిన్నుమన్నుంగనరాని కటికిచీకటి గవిసిన సురతోపకరణంబులఁగూర్చికొని యతఁడువృకోదరుండురాజ భోజనాదులంగాఁజేసి తనకన్నమున్న గానాట్యశాలోదరంబునంజేరియుండ నచ్చోటికిం జెచ్చెరవిచ్చేసి ॥

చ ॥ కనకపుబొమ్మపోల్కి నిటఁగంబముమాటుననెంగనుండెదే । యని తనపాన్పు చెంగటికి నల్లనఁజేరఁగపా

నెఁగీచకుఁ । గనివలలుండుసంతసిలి కాం... సద్గతి । స్వనమున వానితోడ సరసంబుగ నిగ... సేర్పనఁ ॥ (...)

గీ ॥ నీదుకులకామినుల యం... ।
చేసిననుఁ గోరినీవిందు జేరుకతన ।
నేనుమదిలోఁబహిగ్గతప్రాణుఁగాఁగ ।
దలఁతునీమొదనిన్ను సిద్ధము(?)వినుము ॥ (...)

వ ॥ అనియిట్లనఁ... కా...
తుండు మృదులవచనంబుల నిట్లనియె ॥

చ ॥ కలికిరొ భర్తలైనసురగాయకు... ల్గలి । మ్ములననుమానవుంగలసిపుష్పశరాసనకేళిఁదేల్పఁ గాఁ । దలఁచితికాననేఁడువిబుధత్వముకంటెను మన్కరత్వ మే । యలఘుతరంబుచేసితి వహర్నిశమున్నినుసన్నుతించెదఁ ॥ (౨౦)

గీ ॥ ఎనయనమరాధికత్వము నిచ్చితైనఁ ।
జానకీకింకఁ గార్యశేషంబుగలదు ।
మేరుగిరి మీఁబుచనుదోయిఁ జేరఁదీసి ।
యమృతమునుమించు వాతెఱనానని మ్ము ॥ (౨౧)

... గతిసూరడించుహృద యేశుని దేశము నొంది ... పి । నాగసమానయానమది నమ్మియలంకృతి మం ... బునన్ । బాగుగనిద్దురించెదనభావగభీతి యుఁబోలె ... చే । మూఁగినవాఁడ రేయిత్తు ముట్టఁబలాయితమయ్యె నయ్యెడన్॥ (౬౦)

చ ॥పరదిన సుందుఁ గీచకుఁడు భావజు వాఁడికి నోడి ఖిన్నుఁడై పరఁగ సత్కృత్తి రస్పృహ తికిఁ బాత్రుఁడఁ గొ ... లఁ గూడినన్ యల్కలన్ । స్థిరమతిఁ గేశకర్షణము చేతఁ బదాహతి చేత నాకడన్ । గురుతర వైరశుద్ధి సమకూరిచి కావుము భావినీమణీ॥ (౬౧)

గీ ॥ మగలు నీకు నేవురు గలరంటివి నేను ।
గలుగవారివలని నఘకు విడుము ।
కానసింగమొకటి గనబడ్డపరమృగం ।
బులు చెరించు టెట్లు జలరుహాక్షి ॥ (౬౨)

క ॥నాతలపైనం జలివన ।
జాతమునకుఁ ద్వత్ప్రసాదశంసిపదంబుల్ ।
... తుల్యసహచరంబుగ ।
జేతఃప్రమదంబెసంగఁ జేయుము కలికీ ॥ (౬౩)

వ ॥ అనియీలీలన వేలంబుగఁబ్రలపించు నీచుఁగీచ కుంజూచి యారాచపాలఁతి నానంబోలె ననిష్టభావంబున నాననంబుద్రిప్పి తమినిలుపనలవిగానిచందంబున నాఖలు నకిట్లనియె ॥

క ॥ ఓయీశుభకర భువనం ।
బాయహిభూషణుఁనిదొట్టి యంతయుమాయం ।
దోఁియఁగఁబూనినమదనుని ।
యాయతశాసనముదాట నగునెజనులకుఁ ॥ (౬౪)

చ ॥ యువజనభావనామనట యుగ్మమునందొలివాఁ డులజ్జయ । న్యవనికమాటున న్నసలు నారయరెండవవాఁ డుధీరుఁడై ।యవిరళసత్త్రిపాజవని కాంతరమందువసింప కుతకాతో । త్సవమున వెల్వడున్బ్రకృత వస్తువిశేషమిఁకేల చెప్పఁగఁ ॥ (౬౫)

ఉ ॥ ఒప్పుగఁదావకీనచతు రోక్తులచేభవదాప్తివిఘ్న మా । నప్పటి భర్తృదండన భయంబు ద్యజించితి నింక మోహాముం । జిప్పిలభీమసంతమస సిద్ధముగాఁదగునాట యింటికిఁ । దప్పకరమ్మునీపురతి తర్కితసౌఖ్య భరంబు నొందఁగఁ ॥ (౬౬)

గీ ॥ మిత్త్రగారునకుఁదృణాత్త్రపిండమనంగ।
నున్న యన్నఁజూచియుమ్మలించి।
యనుజులన్నకరణీనస్రము చేఁజేసి।
రందుగుల్ల్యయుగళమందులోతు ॥ (౮౦)

సీ ॥ అంతవారలుదమయన్న విపత్త్రికిఁగారణమిదియ
నికనలిమూర్త్ర। భీమముష్టులఁబోలెఁబ్బద్ధ పెంకాయలనమరి
నపార్శ్వభాగములుగల్గు। నంత్యవిమానమందల శవంబు
నుజేర్చి దానికంబమునందు ధర్మశీల। మాలినిఁగట్టియా
భీలాంధతిమిరాభ్రి చపలతాదివియలుసరణిజూప। నాప
థంబునఁబిత్రృవనమందుఁజేరి। పగతురాత్మ్రవివేక సంపత్త్రి
తోడఁ। బూని కుణపాహ్వమైన విమానమందు। నున్న
ద్రౌపదిఁజితిమీఁదనుంచిరపుడు॥ (౮౧)

వ ॥ ఆసమయమందాసతీమణి యోనాథా జగత్త్రా
ణభూతా విపద్బంధూ యిప్పుడు కాంతయను రసవతింబ
రిగ్రహించి యీముగ్ధనేలగణియింపవని యెలుఁగెత్తిరోద
నంబుచేసిన ॥

చ ॥ వలలుఁడుద్రౌపదీరుదిత వాక్యములన్వినియూరు
మారుతా। కలితములె యలాతరుచికాండము లోలివె.

లుంగ గారుడో । జ్జ్వలమణిసన్నిభాంఘ్రి దశపరంబున పరా
తుషారదీప్తులం గాంభుజా । బలభూమికాయుకస్మ్రదవ బత్తినం
దగ్రజన్త్రోవక్రృష్టియుఃా ॥ (౭౨)

సీ॥ ఆపదవనదూతంఢ్రియతులితవిగ్నవ ।
కాకపురుమం దాక్షభూపహాపుల ।
బడగంగ్రోదినస్థపవైపైచరాతుర ।
గాంచినంతసిగ్గాగాదికొనం ॥ (౭౩)

క॥ సురగాయకుం ఏనిశయమునం ।
బరులెల్లడం బాణముక్తబంధనయగునా ।
గిరికుచవలలుంసుం బర ।
స్పరనుతిసేయుచునుబుధికిం జనిరిద్దఱాగిఁ ॥ (౭౪)

వ॥ అనంతరంబ సంధ్యారాగంబుగలసితపనబింబం
బుచుంబించుచుండ శంబసాధనదిఙ్ముఖంబు క్రొత్తనెత్తురు
వినుచు పలలపిండంబునెనసియున్న రంగమంటపంబునను
కరింప గోడుగుడిచి పౌరులందఱును దఃలువీడమానంబు
గూడ నంగంబులువడఁకాడఁ బుడమిజేనిమోసలవెడలే
క కడువడిం జేరిన ॥

గీ॥ అతివలెల్లమండలాకృతిం గూర్చుండి ।

చ ॥ అనుమఁ గ్రియుం [illegible] ।
వి[illegible] [illegible] ।
య[illegible] । వెనయఁ [illegible] ।
పు[illegible] । యనన [illegible] ముష్టి
[illegible] ॥ (౨౨)

ఉ ॥ ధీమనుహోగ్రముష్టివాషిఁ బీడితుఁడై యుపు[illegible]
గోపల । న్గానిని గాదు వీఁడు సురగాయఁకుఁడంచును వా
ంఁజంపను । ద్ధామబలుండు భావిశవతాదశకుం దిగవైన
ముష్టినే । నేమముతోడఁబట్టిజన నిందితచర్యుఁడు సూత
పుత్రుఁడుర్ ॥ (౨౩)

సు ॥ వేగముస్జయాభిలాషవిస్తృతాతికోపము ।
లాసఁగ్రొత్తనెత్తురెల్లఁ జల్లుచుర్ స్వశౌర్యముల్ ।
దూగనించు కేనిగ్లానిదోఁచకుండ నిర్వ్వరం ।
దీఁగివారు బాహుయుద్ధమిట్లు చేసిరుగ్రులై ॥ (౨౪)

గీ ॥ క్ష్వేళితము వీరవాదము చెలఁవు లేక ।
యతులవీక్షకచాటువాక్యములు లేక ।
దీర్ఘనిశ్వాసహుంకృతుద్దెలియక పుడ ।
భూతపూర్వనియుద్ధంబు పొదలెనందు ॥ (౨౫)

గీ ॥ స్మరచాపశిలీముఖముల ।
సరిరంధ్రిములందిపవనజాతవిధూతాం ।
తరమయ్యెఁగీచకాంగము ।
పారినించుక యేనిమ్రోఁతఁబూనకయుండెఁ ॥ (౭౬)

మత్త ॥ కూళకీచకుఁడప్డుభీముఁడుగొట్టినంతనె ప్రాణ
ము । ల్గోలుపోయిపడంగరంగము గొబ్బునంజలకేతువై ।
యోలిఁగంపము నొందెఁబార్థుని యొద్దగన్యలజస్రముం ।
బోలనేర్చిననాట్యపాటవముంబ్రకాశముచేసెనా ॥ (౭౭)

వ ॥ అంతనమ్మండపంబున గండుమీఱి శత్రునికండలు
పిండంబుజేసినం జూచి యాచకోరాక్షిత ద్దయునలరి క్రొని
యాడుచు నొద్దఁజేరి నిజభుజంబులు ముద్దిడిన నన్నరాగ్ర
జుండు వెడలి మున్నున్న కరణిమానస వికారంబు మాని
మహానసంబునశయనించిన ॥ (౭౮)

చ ॥ కుటిలతనిట్లుకీచకునిఁ గ్రూరునిబోరను గూలిపిం
చియా । తటిదుపమాంగిహస్తములుతద్దచలింపఁగభీతిఁబో
లెన । కటయనియేడ్వఁగా వినుచుగ్రక్కున దత్సహజా
తులాత్మలో । నటమటఁజెందిచేరిరపు డందఱునర్తనమం
దిరస్థలిన్ ॥ (౭౯)

గూఢవా। సగరిమనుండి సూతసుత సంఘము తోఁగల
హించరెక్కడఁ। బగగొనకుండి రాచెడుగు పాండవుల
న్యలతోడవేఁగుగఁ॥ (౯౦)

గీ॥ బీదలగుచు లాతివేసంబులనువాని।
పీటనుండివృద్ధు విరటుఁగలఁచి।
రనుచునిజాతో డహాస్తముల్గట్టుచు।
భుజములెగయనగిరె భూవిభుండు॥ (౯౧)

సీ॥ అరిగిఁవిరాటుని పురముగలంచిన నరుగుదెంతురు
వారుదురముసేయ। నంతవారలగాంచి యవక్ర్ణులనుఁజే
యుదము నీవుముందుగా ధైర్యవృత్తిఁ। బొమ్మనిసెలవి
య్యఁబూనిత్రిగర్తాధి పతివాని మొదవులఁబట్టఁదివిరి। దినక
రుండపరయా దెసఁబోలె వైరాట పట్టణముద్ధతి ముట్టుడిం
చె। భయదరథగజతురగ సంభవమహోగ్ర। వితతధూ
ళీపరంపర ల్విన్నుఁబ్రాఁకఁ। గడలు గ్రమ్మఁగంగఁ బౌరులు
కంపమంద। భేరికాధ్వనిదివియెల్లఁబూరటిల్లె॥ (౯౨)

వ॥ అక్కాలంబున పీటికి దక్కిణంబున నొక్క
చోఁ దొగరు జిగినెగడుటంజేసి మునిఁగిన గాధితనయు

నినిట్టూర్పులం బ్రబలిన యలలుగల శమంతపం చకంబు
లై వడి నొక్కయెడ నల్లడాలు కలిమి గండకందూలపే
చండ శుండాదండ కంపిత విటపజాలంబగు తమాల వ
నంబు పోల్కి నొకచాయ వెలిచాయ నలరుక తనంగన్న
పుకొండచేంబిండి చేయంబడిన ఫేనంబుగల జడ్డుకడలిని
డిచక్కి నెఱుంగున నెత్తిన తోంకలు గడలొత్తి నహయం
స్రుతులునేసిన ఘూర్ణియు నెగడిన గంటల రవళియునై
త్రిగర్త సైన్యంబు బోలుకొని పోవంబోవునా లమండల
వృత్తంబు నాలించి కరఘుటా ఘీంకారంబుల మేడలపై
పేడుక సింగంబుల పదనగుహా మానంబు వారించుచుంబ
టీర జవితాహారణంబులకై సరసిజాప్త వరకుమారుని
బలుమ చాప్పున మంచి తెమ్మెరలం జలించు చేలాంచ
లంబులు గలధ్వజ దండంబుల నమరతటి నీతట విటపి
బృందంబు నాచ్ఛాదింపుచు విరాటుండు దాడివెడలిన॥

క ॥ దురమొనరింపంగయానము ।
లరుదుగ నెక్కు నెడం గీచకాప్తులకెల్లన్ ।
దురగప్రసంగసూక్తి ।
న్వైరవగుగంధర్వపదము విషమైతోంచెన్ ॥ (F3)

విస్ఫులద్రుమపటాళిపదీప్రగాడీ ।
నందనందనస్ఫురిజవిలాపంబుల ।
నగలునెగడఁజేసి రగణితము ॥ (౨౫)

క ॥ ఎన్నఁగనపుడుసుధేష్ణా ।
న్నిధికేతెంచికృష్ణ సరియూసతికిం ।
న్నులఁగాఁటుక యిడక యె ।
న్నననశ్రువులునిండఁగాఁజేసరహో ॥ (౨౬)

సీ ॥ అపుడుధర్మతనూజాదులనిలజాత ।
ఖాతికీచకసంతులదుఃఖకోటిఁ ।
ప్రియసతీబాష్పవారిఝురీపరీత ।
సమయగిరినెక్కి నిట్టూర్పుజరిపి రెలమి ॥ (౨౭)

చ ॥ ధృతరతి గీచకావళి చరిత్రము జిత్రముగాఁగస
మ్మతా । న్వితులగు చారపూరుషుల నిర్మలవాక్కుల చే
గ్రహించినై । కృతమతియాసుయోధనుఁడు హృద్గతకార
ణరాజిచేనిజా । హితులువిరాటభూవిభునియింట వసించు
టఱింగి రంగుగ ॥ (౨౮)

క ॥ పరదినముననంగమహీ ।
శ్వరశకునులగూడి సభకువచ్చికురుధరా ।

వరుఁడలభీష్మాదులఁగని ।
కరమలరుచునిట్టులనియెగంభీరోక్తిన్ ॥ (౮౯)

వ ॥ విందులారావింటి.రేవిరటునిపురంబునఁగీచకుఁడొ
క కామినింగామించిన నారేయినితరులకు దృష్టిగతులుగా
నిదానిపతులగు గంధర్వులేవురునతనికి వంచనచేఁబంచత
నొసంగి మగుడనామగువకు బెగడుపుట్టించు దనుజనిభత
దనుజాల నినజువీటికనిచిరనిజనశ్రుతి మామక శ్రుతిగతం
బయ్యె నిందుసందియం బేలశృంగాట కమండపస్తంభ
సంగత సాలభంజికోల్కి సకలకరస్పర్శన పాత్రమగు
నాచంచలాక్షియే పాంచాలపుత్రితత్ప్రియవ్యపదేశంబు
నమెలంగు నాగంధర్వ లేధ్రువంబుగ శమనానిలమఘ
వనాసత్యులకుం బెరపడఁతుకలయందుఁ బొడమినకొడు
కులగుదురు వారిలో వీరుఁడైన సమీర కుమారుండే య
క్కీచకుల జక్కడిచి యుండునారౌరవీరి దుండగమ్మఖం
డంబై భూమండలంబున నిండియున్నయది ॥

చ ॥ మగఁటిమిమీఱదేశమునమాగధముఖ్యులతోడ
గానవాం । తగతిహిడింబుఁ డాదియగుదానవవీరులతోడ

చ ॥ చనిసభికాళియా దనికసాదులుగోపకులెల్లఁ జె
ల్పఁగా । వినివిరటుండువారినతివిక్రమ వంతులఁగా నెఱిం
గిక్ర । న్ననమరేంద్రకుంజరము నాల్గురదంబులఁబోలెఁ
గుంతినం । దనులను మున్నుగూర్చి కొనితాఁకెఁద్రిగర్త వ
సుంధరాధిపున్ ॥ (౯౪)

గీ ॥ పొదు వృసహదేవుఁగాంచి యామొదవులెల్ల ।
ఱలిఁద్రిగర్తేశుఁ దృణముగాఁదలఁచిసరకు ।
గొనకముదమంది మక్కువ కొమరుమిగులఁ ।
జెలఁగవిరటుని సైన్యంబుచెంతఁజేరె ॥ (౯౫)

గీ ॥ కడకతోశింజనీకుశకరములమరఁ ।
గంబుజనితారవ ప్రణవంబుసెలఁగ ।
సరుమొనలవారు శ్రేణులైకరముమెఱసి ।
సరగఁగదనాధ్యయన మోాలిసలిపిరంత ॥ (౯౬)

చ ॥ అనుపమ మత్స్యభూపతి మహానస శాలనుభ
క్ష్యబృందముం । దనివిసనన్ దగంగుడిచినాఁడనిమర్మము
దెల్పినట్టి యా । యనిలజు సింహనాదము రయంబునపె
ల్వడినంతవిద్విష । న్ననములు దిక్కులన్నియుఘునంబుగ
నారెవడెంకెఁగొంతుచున్ ॥ (౯౭)

గీ॥ అంతననిభేనువులు నిజాహ్వాయమునందు ।
నుత్తరార్థమ్మునకునర్థముద్ధతగతి ।
నాసుశర్మ(డు గ్రహియింపనలవిరి(టు(డు ।
గావ(జలియించెసంకులకదనమందు ॥ (౯౮)

క॥ రణధరణిఁ జేఱగగనాం।
గణమున నరుదెంచునట్టి కాలునిజయధ్రో ।
గణముగని వెఱచెనోయని ।
గణియింప(గనినునివాజికడుదప్పె సనెౕ ॥ (౯౯)

గీ॥ స్థిరముగాదినయామినీసీమలెఱుంగ ।
నసుమనిలిచిన కురువిందశిలయనంగ ।
నరుణితాంభోద పఙ్క్తిమైయలరుసంధ్య ।
యల్లనల్లన పగతోడనుల్లసిల్లె ॥ (౧౦౦)

ఉ॥ అయ్యెడ(జిస్వలో(జెసిన య[illegible]
దుబింబముం । జయ్యన బ్రక్కలింపని [illegible]
యమందిపాఱుచో । నయ్యరవిందబం[illegible] యంబున[illegible]
[illegible]నందు(జేర్పఁగా । డయ్యనికాంతినా[illegible] బ్రబింబ
[illegible]చెను సంధ్యయొల్లడన్ ॥ (౧౦౧)

గీ॥ పెరుగుకినుక(జమూడ్వయ పీరులాత్మ ।

క్షేత్రములదానివిభజించి నించిరనఁగ।
గగనవార్ధికి విద్రుమకాంతియైన।
సంధ్యక్రమముననశియించెసంధ్యయగుచు॥ (౧౦౨)

క॥ పాయనిచుట్టఱికంబున।
నాయతతద్రేణుతమము నాలింగింపన్।
చాయఁగనచ్చెననంగా।
నాయెడఁదిమిరంబుగ్రమ్మెనాజధరిత్రిన్॥ (౧౦౩)

క॥ కొన్నిపతత్రులుచట్టుప।
లెన్నఁగముడిచికొనిదాఁగునెడవేసుకత్రోఁ।
గొన్నిపతత్రులుతొక్కలు।
గ్రన్ననవిచ్చికొనితిరిగెఁగరమరుదారన్॥ (౧౦౪)

చ॥ అమితపృషత్కవర్షజ భయంబునఁగంకముతొల్
బోలువోఁ। గ్రమమున భీమపక్షమును గైకొని క్రమ్మ
మండసంగర। క్షమనధికంబుగాఁగ నొక కంకమనంబున
నిష్పాదద్భుత। ప్రమదము సంభవించెను సుపర్వగణంబు
సువందిమూఁడఁగన్॥ (౧౦౫)

ఉ॥ పట్టునధ్వాంత కర్దమవిభాసురమా రణ భూమి
యందున। త్రొట్టసఘట్టనంబులను బల్మరుఁబుట్టునస్ఫులింగ

పజ్క్తిచే । రట్టుగరాఁగలట్టిసమరంబుల కేచి ప్రతాపబీజ
ము । లెవ్వెట్టుచున్న వారనఁగ వీర వరుల్చరియించిరత్త్ర
ఱిన్ ॥ (౧౦౬)

చ ॥ నళినసమూహబంధుగమనంబు లభింపమివీరని
జఙ్ఞరు । ల్బలుమఱునాకసంబునవిలంబముగాఁజరియించు
చోఁగుతూ । హలమునఁజేరిమీఱికలహంబునకై సురకాం
త లొండొరుం । బలుచనఁగేలుపట్టుక శపించిరి రాత్రిన
ఖండవైఖరిన్ ॥ (౧౦౭)

ఉ ॥ అత్తఱిఁగ్రొత్తనెత్తురులనంటి రథావళిమీఁదలీల
మై । నెత్తినయట్టి కాంచన సమిద్ధమహాద్యుతి కేతురాజి
బ । ల్కత్తులఁజేయుయుద్ధము నుగాంచుతలం పునసర్థప
ద్ధ । తిన్నత్తిలినిల్చియున్న చరమంబగు సంధ్యయనన్విరా
జిలెన్ ॥ (౧౦౮)

సీ ॥ అసిస్వేయుత్నేళయం దాత్మీయదుర్వార గజనస్త్రి
రథపత్తి గళితనూత్న । రక్త సిక్తంబైన రణచత్వరము
గాంచిభూరిరోషావిలాకారుఁడగుచుఁ । గల్పకాలానల్ప
కల్పిత వ్యవసాయ దారుణచ్ఛవి దండధారి పోల్కిఁ ।
బూని సుశర్ముఁడు మానసంబున ధాత్ఞా రాష్ట్రుని

యానతి రహింనటింసఁ । జతురధీవర సామ్యంబు జతనుప
డఁగ । క్షణములోపల నలమత్స్య చక్రవర్తిఁ । బట్టికట్టఁ
గమదినెంచి ప్రౌఢిగాంచి । తారసిల్లెను దనసేన వారు
పొగడ ॥ (౧౦౯)

చ ॥ ఘనతర మానవంతుఁడు త్రిగర్తమహీశ్వరుఁ డుల్లస
చ్చమూ । వననిధిమధ్య భాగమున వర్తిలుమత్స్యవరే
ణ్యురాక్షితన్ । గనుఁగొనియట్లు చేరికడఁ కన్ భయదం
బగు వింటినారిచే । ననుపమలజ్జచేత నదయంబుగ బద్ధు
నిఁజేసెనీసునన్ ॥ (౧౧౦)

ఉ ॥ పోరఁబరాభవంబిటులఁబొందినమాత్స్యునిఁజూచి
యన్నదో । స్సారము మీఱఁజేరి బొమసన్న యొనర్చ
నెఱింగి యప్పుడే । మారుత సూతిసైన్యము లమ్మాయఁ
గఁజేసి యరాతి సైన్యగో । త్రారమణాగ్ర యాయికి వి
రాటునకొన్వొసనిచ్చె నచ్చుగన్ ॥ (౧౧౧)

చ ॥ దురమునమాత్స్యసేనమరితోఁచక యూరకచూ
చు చుండఁగా । నరుదుగఁ జాపరాజిత గుణాగ్రణి య
ద్భుత శౌర్యధైర్యభా । స్వరునిఁ ద్రిగర్తభూవిభుని బ
ద్ధునిఁ జేయఁగనయ్యెఁగర్తయు । న్గరణముమూపు లో

కములఖండగతి న్నుతియించుచుండఁగన్ ॥ (౧౧౨)

ఉ॥ అనిశవేళభూజనములఁదూలుమూసినఁజాలవిచ్చి
నన్ । బూనితమః కదంబము డివౌకసమాన ఫలంబు
నిచ్చిన । ట్లానరనాథ సత్త్వముల కారయనిద్దర కున్న
మంబుగాఁ । దానొసఁగె న్స్థలంబు బ్రవిదారణ మెంత
యువింత గొల్పుచున్ ॥ (౧౧౩)

గీ॥ పవనజుఁడుపరిభవింపఁ గృపాళుఁడైన ।
ధర్మజునియాన మత్స్యభూధవుండు విడువ ।
నారజనిపోలె త్రైగర్తుఁడర్థశేష ।
సైనవాహినితో వచ్చినట్లుచనియె ॥ (౧౧౪)

ఉ॥ మంజుశిరఃకమండలువుమూసితనిర్మలకుల్యకంత
ముల్ । కెంజిగి నూత్నరక్త ప్రూదకీర్తిత శాటియుఁ గే
తుదండమున్ । భంజితసేనయూట శమభాజనతం గొని
యాజి భూమిదా । యుంజని కంకుచెంతఁ జరమాశ్రమ
పద్ధతినేర్చె నాఁదగన్ ॥ (౧౧౫)

వ॥ అంతమఘునంతునిదిగంతంబునఁగాంతిమంతుండై
రజనీకాంతుండు దంతిదంత ప్రతిఫలనానంత పాండిమం
బగు కిరణకాండంబుచే గదనశ్రమంబు వదలింప నంతకు

మున్నొక్కం డగువలలు సేపలుమాఱుఁ గలయ నవలో
కించు విరాట ధరావరున నీకిని మరలించుటం జేసి పెనఁగి
న వేడ్క మఱచునాల పాలుగారఁబోలం దడిసియెల్లెడల
జల్లనైనయి సుముపసమించు తెరువునం బరంగి అప్పల
నప్పళించిన దురముపాలము దుమారమ్ము ముందుగాఁగ
న్నులు మూయింప భద్రనిద్రాంగ నాలింగిత సర్వాంగం
బై యారాత్రి శేషంబునుగడపిన యనంతరంబ ॥

చ॥ గొనకొని పాండునందనునిగోత్రహరించిన ధార్త
రాష్ట్రుఁడు । న్నునుకొని సూర్యబింబము నభోగతమైన న
పుడాత్మ సేనతో । నెనసివిరాటభూతల మహేంద్రుని గో
త్రహరించు గ్రచ్ఛునగ । జనియెను మత్స్యరాట్పురికిసం
భ్రమమున్నుదయుం జనింపగన్ ॥ (౧౧౬)

గీ॥ ఎడగలుగనేగికడువడి బడలినట్టి ।
యలసుయోధను సేనయునిలిచెనంత ।
భవ్యస్మృతగంధమున నిల్పఁబడినయట్లు ।
గొల్లపల్లియచెంగట నుల్లసిలుచు ॥ (౧౧౭)

వ॥ అప్పుడతని కాలుబలంబు ప్రబలసంతోషంబున
ఘోషంబుజొచ్చిచొచ్చి మొదవులంబొదివి ॥

చ॥ అతులితదండఘాతములనా లనదల్చినగోపసంఘ
ము। ల్పితుకఁ గమించుపాలు తమపీన కుచంబుల మో
యుచెంతయుఁ। జతనము చేత వెల్వడియోఁ జయ్యనఘో
షమునుండిగోవు। లాజతనము లేకయే వెడలసాగెను గో
పులఘోషమబ్రమై ॥ (౧౧౮)

గీ॥ ఇట్లునట్లును సంభ్రమ మెనసినట్టి।
గొల్లపొలఁతులచనులు గన్గొనుమనంత।
హస్తిపకులెల్ల నిజహస్తిమస్తకముల।
నంకుశంబిడ విశ్లథహస్తులైరి॥ (౧౧౯)

చ॥ వరమతియైనభీముఁడనువైద్యశిఖామణిమత్స్యధా
రుణీ। వరుపురి దక్షిణంబైన పార్శ్వ మునందు శమిం
పఁజేయును। త్తరమగు పార్శ్వమందు వితతంబుగఁగల్గె
నఖండ పటువా। తరుజయపోలెఁ గౌరవ కృతంబగు బా
ధభయంకరంబుగన్॥ (౧౨౦)

ఉ॥ వల్లవుఁడొక్కరుండపుడు వైశమదుఃఖముతోడఁ
బాఱియా। ప్రల్లదమెల్ల మత్స్య నరపాలు సభాస్థలివిన్న
వించెభూ। వల్లభు ఘోషమందు బలెవక్త్రిము నందా.
సల త్పదంబులై। వెళ్లఁదదీయ గోవుల తిఢీతుల వై.

ముల్లక్కివేకదా॥ (౧౨౧)

వ॥ ఇవ్విధంబున విన్నవించియుత్తరుం డుత్తరునితో మఱి యునిట్లనియె॥

ఉ॥ ఊరకయుండ దేనికి సుయోధనుసేన గ్రహించె గోవులన్। ఘోరతరాజులన్యశము గొప్పుత్వదంబను సి గమూంతగాఁ। గారచియుంపున్నంతనము గ్రక్కున నెక్కు ముసిమ్లిప్రానుధా। శ్రీరమణుల్లంక నదిరింపుము రాజ సుపూర్వశేఖరా॥ (౧౨౨)

గీ॥ నెలఁదుకలగ్రోలనీవార్త విని చెలంగి।
మేటినఖముల మీసముల్ మీటికొనుచు।
నసమశుద్ధాంత ధీరుఁడు పసిఁడిసంబు।
మోరగాఁ గల్చిపలికెను వీరమొనఁగ॥ (౧౨౩)

కం॥ ఈతఁడె దురమునకు హరుఁడు।
సూతుఁడుగ గ్గినను బాంధుసుతుఁడారనవా।
డీతఁడవిద్యాగహగౌరవ।
లాతతభుజశౌర్యమూఁజి నలరింతుఁ జూమీ॥ (౧౨౪)

వ॥ అనియుత్తరుండుత్తరుఁడుత్తమదుత్తనరయు
చున్నంతఁ బెలిసి వుత్తరీబొమ్మంబోని యుత్తరామత్త కానిని

చంపువిరాటపర్వము.

మాలిని నీలాలకసలనం దఁదీయ సౌముఖ్యంబు యాథా ర్థ్యమ్మున నెఱుంగఁజేసి మోముదమ్మి చిఱునగవు గ్రమ్మ బృహన్నలను సాదరంబుగ యన్నసన్నిధికిం దోడ్కొని తెచ్చిన।

గీ॥ ఇట్లు [illegible] మహేంద్రసూనుఁడు
నృపకుమారు [illegible] నెలఁతుకలను ।
జతురత [illegible] నహాయుఁ [illegible] చ ।
ధారణంబును [illegible] ॥ (౧౨౪)

క॥ [illegible]
[illegible] ।
[illegible] ।
[illegible] ॥ (౧౨౫)

క॥ [illegible]
[illegible] ।
[illegible] ।
నలియ [illegible] ॥ (౧౨౬)

క॥ [illegible]
[illegible] గాంచు [illegible]

గామునకుం బిడి యొసిక్కము ।
శ్యామా కాంచి వితయుగా సమంచు నలంచెన్ ॥ (౧-౨౮)

చ॥ అసితమకత్ప్రకంబులగు నట్టివి ప్రాపది కోకిలా
సుమా । ధనవరీ గంబులై యతనిదాపున నుంచు సుగాన
వాసవే । కొనికట తెంచిమాకు నోగుసుండ పనియు [illegible]
[illegible]బాలికా । జనములు కూడి వేడుకొన సంతస మందుచు
నుంచున [illegible] ॥ (౧-౨౯)

సీ॥ గమనాగమనలోల [illegible]చారిత్రాంత [illegible]
ను మోహ కలితగుణము । పీఠ ద్విత్రీయాత్[illegible]
[illegible] రాష్ట్రముతిప్రౌఢ రామకంబు । నంజలి ప్రణతిగో [illegible]
నాభయయాచ నాప్రతిశ్రవా [illegible] యనంబు । రాజన్యభా
[illegible]కారంభా శమితమాంతు లశతనఘా[illegible] ఘాంస । [illegible]
[illegible]లమత్స్య వసుంధరాపతి కుమారి । విజయుం [illegible]
[illegible]కాభీరకులము । బహువిధాలంకృతి ప్రభా భాసురంబు ।
నగుచు [illegible] ఫేదనములరుచుండ ॥ (౧౩౦)

చ॥ కనకరథాధిరూఢ మహి కాంతసుతా [illegible]
[illegible]స్ఫూర్తీ । వనితలు సేసజాలు మన పాంసుకంబున వాం[illegible]

తెంపుగాఁ । దనుజనిషక్తవస్త్రి సముదాయముకై వెసని
చ్చ్యుముయెమో । యనఁగ శుభోక్తిదీవనయునప్పనచేసిరి
సాదిసాదికుల్॥ (౧౩౧)

ఉ॥ చిత్తముచాలునంబరఁగ దివ్యమొనర్చెడు పూరు
సావళిన్ । హత్తిప్రతోళి యందుగసి యాత్మను సంగర
శాంతికేళిగా । నుత్తరుఁడాత్మ వాహములనుక్కన దో
... హపోషణోఁద్యతిన । త్వత్తనమాఁయెడ న్వడలె భద్రగతిన్
ఘనానంబు ముద్ధృఁగన్॥ (౧౩౨)

సీ॥ చయ్యనవక్కిరా శౌనషూసముదయ మాను...
తెగుపవ పూనుపొంత । బృందారకవిముక్త మందారసు
నుపవన్ మందిరింబగుఘ్రామ్య గంధముగల। వలలమం
... కేళి బంధస్పృమూర్చిని వేడ్కఁదద్విజయంబువిన్న
... । పరకాలమురసెడు కరణినాయురుపుర యదిదంబు
... తికు న్నిలనఁగ। స్వాపమందినశత్రుభూపతులవలనఁ।
గలననిజజాతి వర్గంబు సులభమగున। టంచుముదము
నరోయన మించమనరుని । నాలుపుట్టంబు తాండవకేళి
సలిపె॥ (౧౩౩)

సీ। సలిలమునమత్స్యధారణకలననలరి ।

స్థలముననుమత్స్యదర్శన సంభ్రమమున।
నరుగుదెంచిన వార్ధినాఁగురున్నృపాల।
సుస్థిరోదగ్రసైన్యంబు చూడఁబడియె (౧౩౪)

క॥ అచ్చటఁగొంతేయుఁడుపురి।
విచ్చినరిపుసైన్య రజమువీక్షించిమది।
న్నెచ్చఁడుమానిజనుఁడుతన।
యిచ్చగలంగఁగఁ బరాగమ్మొట్టుసహించుఁనే॥ (౧౩౫)

ఉ॥ ఆయెడశత్రుసైన్య నివహంబుగనుంగొనుమత్స్య ధారుణీ। నాయక సూతికే స్వభవ నంబునఁ బోలెవ ఘూసు గోష్ఠితే। బాయక కల్లెక్షితియు మనంబునఁగ న్నుల నశ్రురాజియుం। దీయకి బుద్ధిమూర్ఛ గణుతిం పగమేన వడంకునబ్బుటే॥ (౧౩౬)

చ॥ కురవము కంఠదేశమునఁ గొంకక దాఁటవవారి శోషణం। బరుదుగఁ గన్నులందు జడియూకస మందును ధార్తరాష్ట్రజ। స్వరవము నాథనంజయ గుణస్థితి వేగ ముమైవడంకును। తీరునకుఁగూర్చిభీతి బుతుధర్మము లన్నిటిఁజూపె నొక్కటే॥ (౧౩౭)

సీ॥ అరదంబువేడిగ్గియధిః భీతాత్ముఁడై పట్టణమార్గం

బుఁ బట్టిపాఱు । నుత్తరుఁడవిలిత మత్తమాతంగముపట్ట వా
రలించు కుంతీకుమారుతోఁడ । గద్వద గర్వముతోఁ గదా
ప్రాంత చిత్రంబువలెను విలుప్రాణసారణంబైన । వచనంబు
ధీరతా విచలత్వమున నతఁడు గ్రుడించెను నెదద్రినంగ ।
నయ్యయో యేమి చేసెద నయ్యా ధార్తరాష్ట్ర । సై
న్యంబులవి యపారంబు లగుటఁ । దూఁగు చాలుమున్
లుపు మీయదినవిండుటఁ । గడచనను మరలి నాయుబ్రగ
హ్మరింపు ॥ (౧౩౮)

ఉ ॥ మాదలనాలుడుత్త్ర్యరికిఁ బోలఁగ నిష్పలఘోషమా
గ్నికిం । గాఁడుగఁ జేయ సిద్ధవల గోపకులన్వసమాఁడని
ష్ఠునేఁ గాడినిఁ బాణిప్రయోదు భాగ్యమునాకిలఁ బ్రా
ణధారణం । గాడిన గానసంబు నొకకొంచెము నైన
నిండుంగునకర్షా ॥ (౧౩౯)

ఉ ॥ అల్లదెమున్న మున్నకననర్యుడి నుత్సుకుఁడైన
నాకునా । తల్లిమొగంబు గానననుఁ దత్సవిధంబునఁ జే
ర్పుమింకనీ । కుల్లము పల్లవింపఁ గరుణోన్నతి గోత్రగృ
హాంచితంబుతో । నెల్లధనంబులం బొసగ నిచ్చును మె
చ్చు మదీయమాతయుః ॥ (౧౪౦)

సీ॥ సరగఁజిత్రాజి గసిబాల్యచాపలంబునఁ
గిరియుచ్చట సేనక్త్రసింహనాద ।
సంక్షోభ్యంభిత హాయహేషితములచేత ।
సంచితోద్దస్త్రితి నిటనాదిసంచలించ ॥ (౧౪౧)

క॥ సేనుధరిత్రీస్థలము ।
స్థానిమహారథముసెక్కి మసలినమాడ్కిన్ ।
గానింబుహ్యాదయపీథికఁ ।
పోనాడిగళంబునిక్కి పొరలఁదొడంగెన్ ॥ (౧౪౨)

శా॥ ఉలీలక్రీలపించిపాదములై నెంతేసి కంపం
బున । నాశ్వీలంగన్గొని మత్స్యరాట్సుత తెనాపాశ్వాస్యే
భాగంబునుం గేలందట్టుచునింద్రజుండుమహానితోక్తింబలెన్-
సంధ్యానట । మ్యాలిపోల్లల దుత్తమాంగ పచల చ్ఛ
శాత్రిగంగార్భటిన్ ॥ (౧౪౩)

క॥ కడుముదుకఁడయ్యోనిప్పటి ।
కిపరిరిపులరూపుమాపునల విరటునకిం ।
గొడుకయియుట్టినాఁడవు।
బాడవితి నెట్లీవు సుగుణ పూర్ణకుమారా ॥ (౧౪౪)

క॥ వెగడకసారథియుండఁగ।

పగతురఁగనినీవు వెఱచిపాఱుటమదిలో ।
నగణింపమత్స్యకేకయ ।
జగతీశులమానమెల్లఁ సమయకయుండున్ ॥ (౧౮౫)

గీ॥ వీరవాదమ్ముసభను బొంపారఁ సలిపి ।
యాజిభీతిని బాఱునీయంగకంప ।
మఱయనవరోధమున నగునట్టిసతుల ।
గురుకుచాకంపమున కాదిగురువుగాదె ॥ (౧౮౬)

ఉ॥ ఉత్తరతాపకాగ్రజుఁడుయుద్ధమునంగురురాజుఁగె
ల్చితా । నిత్తఱినెన్ని దుర్వ్యాలున లిచ్చెనునీకని పృచ్ఛసే
యుమా । నోత్తరతోఁడిబోఁటులకు నుత్తరమేమి వచిం
పనర్హమా ! నుత్తరదానినాఁకుజెప్పుమూరికిఁ బేరు మఱ
చెఁగ్రక్కునన్ ॥ (౧౮౭)

చ॥ ఇదియునుగాక తండ్రికడు వృద్ధుఁడు నూఱ్వురు
మేనమామలుం । గదలిరి కాలుద్రొలి కటుగావున నీవును
నేకకుండవై । కదనమునందుధైర్యమును గైకొనకుండిన
నీకునేలఁగా । నొడవదు రాజ్యమింతయును నుల్లమునందు
లపోసిచూడుమా ॥ (౧౮౮)

క॥ దరమును విడువుముకరమున ।

గురుసేనలనధికతృణత గూర్పుముమత్స్యే
శ్వరనీకువాహినీముఖ।
పరివర్గ్గనసముచితమగునుభావింపుమదీ॥ (౧౮౯)

వ॥ అనియీరీతినూరడించి కాటిచోటమేటియూమ
హాటవిశమీభూరుహంబుఁ జేరంజని యందున్న కిరీటవర
శరాసనాది సాధనంబులంగొని విజయ రమావివాహం
బున కుచితంబుగ షండత్వంబు ఖండించి యఖండ పుం
స్త్వ తత్వంబు దెలిపిన నలరి విరాట భూవరాత్మజుండు
సారథి పదంబున నధివసింపఁబ్రథితంబగు రథంబు నధిరో
హించి బడబాగ్ని కడలికిం బోలె యాకు విపక్ష సైన్యం
బున కభిముఖుండై॥

మ॥ బలవద్వైరి చమూ సమూహముల నొప్పం
జూచి యఖండవుం। డలఘుస్నేహ శివాంబరాంచల
వికీర్ణాంచ ద్రవ్యాగ్రస్తమం। జుల శీర్షస్థలుఁడైన శంక
సుదు మెచ్చం దేనిఁ బల్కాబున। వ్విలసచ్చాపము నించు
కక్షముగఁదావీక్షించె నత్యుగ్రుఁడై॥ (౧౯౦)

ఉ॥ అంతట దేవదత్తమున నానరదత్త మహారవం
బుమి। న్నంతయు నిండిమ్రోయుతఱి నక్కడ శాత్రవసే

ననేనుఁగుల్ । భ్రాంతములయ్యె నశ్వములవారిత ము॰
ర్ఛమునింగె సద్రథు । ల్భ్రాంతగభీతులై రి తరుపీరులుక్షోభ
ముఁజెందిరెంతయున్ ॥ (౧౫౧)

క ॥ అలగంధర్వుల రణమున ।
బలువిడిజయముగొనినాఁడుపట్టినమానం ।
బలవగుగాండీవమువిడె ।
బలవన్నరపాణియుగ్మ పాలితగుణమై ॥ (౧౫౨)

వ ॥ అప్పుడు చండతరపాణి తలమండపారచితతాం
డవంబగు గాండీవ కోదండంబు టంకారంబుచే నితంస
పాండవుండు బడలక ప్రతిజ్ఞాసాగరంబు గడచి పుడమిత
ఖిమగుడ మనలదురంత శక్తి నిరోధింప నరుగుదెంచె న
ని నిశ్చయించిభూరితరంబగునీరసంబునఁ బూర్వపక్షము
లుసిద్ధాంతమ్ముం బోలె సమరఖ్యాతులగు నరాతులజ్గను
భజ్జింపుచునని కై మొనసిన ॥

క ॥ ఎన్నఁగజనమేజయనృపు ।
జన్నపుతిన్నెపయి నురగశతములకేవ ।
న్మన్నగనరు నరదముపైఁ ।
బన్నగనరిమార్గణములుపడియెన్బెకుక్కల్ ॥ (౧౫౩)

శా ॥ జంభారాతి కుమారకుండు త్రిజగత్సంస్తుత్య శక్తిస్ఫూ । ర్తద్గాభీర్యంబుల నాశుగావళికి దుర్ధర్షశ్శాన స్థలీ । దంభావాసజ దోషముక్తి నరిరక్తస్నానతం జేయనా। రంభించెఁబ్రధనంబుశత్రునృపతివ్రాతంబుభీతిల్లఁగన్ ॥
మ ॥ అరయంగానపు డింద్రలోక వికచాబ్జాక్షీకదంబంబులు । ధురవల్గద్రథ దంతిఘోటక సముద్ధూతావనీరేణువు । ల్వారణప్రసృతధుధారలం దడిపి పేడ్కన్ శాంతిఁ బొందించిసంగర పీఠాసుఖలబ్ధిగ్రమ్మికొనె నాకాశంబుపే శంబుగన్ ॥ (౧౫౫)

క ॥ నరకర్ణ ద్విశయాంతిక ।
తరగణకా వేదితప్రధనవిజయములై ।
ఖరభల్లంబులుయక్షే ।
శ్వరునాశయుఁబగతురాశవడిరోధించెన్ ॥ (౧౫౬)

గీ ॥ మండలీకృత భయదకోదండు డగుచు ।
మొనయనాదానసంధానముక్తులందుఁ ।
గ్రీడిశరముల కాదిమక్రియలురెండు ।
నంత్యక్రియతోడ సాయుజ్యమందెనపుడు ॥ (౧౫౭)

గీ ॥ కటకని స్ఫురిత సలిలముల్లాసభరిత ।

గర్వనిందులగారులఁగదనభూమిఁ ।
గాండలక్ష్యములోనరించెఁ బాండవుండు ।
సురవిభుండుగ్రశక్తినిగిరులఁబోలె ॥ (౧౫౮)

ఉ ॥ చండభుజావలేపుఁడగు శక్రకుమారుఁడు దంతి
తుండములల్ । కాండపరం పరల్వరపి ఖండములై తెగనే
యనుపులై । పండఁగలట్టితేండ్లకుఁగృపామతితోనొనరిం
చుమిన్నలా । దిండులనంగ ధాత్రినవితేజమఱం బడియుం
డెమొందుగన్ ॥ (౧౫౯)

క ॥ నరశరకృతరంధ్రంబుల ।
పరియుంపుచుఁదనువులందు దంతినివహముల్ ।
గిరిజన్నశక్తివిరచిత ।
పరవివరక్రౌంచలీలఁ బ్రకటించెనొగిన్ ॥ (౧౬౦)

ఉ ॥ వారినిపాది సత్త్వము కబంధము నింగికిఁ బోవు
చుండియూ । దారికిమధ్యమందుఁబఫుతచ్ఛికముంగలయం
గఁగాంచిబ । ల్వారిమీ దండనందు నతిలీలఁదగిల్చి తదీయ
గా నము । న్వారకెకేంగి యొక్క సురవారవధూమణివా
తస్త్రమై ॥ (౧౬౧)

ఉ ॥ఎన్నఁగనిఁకనిద్రజని యుఁపఁబదుండఁగలట్టివారికి

న్నన్నవకాశ ముందమ కుభోరన నార్జునసేయు వాంఛ
నా । నున్నత కుంజరంబులు జవోన్నతవీతులు వీరబృం
దము । ల్గిన్నన నేలపై నొఱగఁ గవ్వడి నెవ్వడిఁ దె
వ్వనేసినన్ ॥ (౧౬౨)

ఉ॥ వేలుపుఱేఁడుఁ దెల్లగను వేడి వెలుంగు కుమారినల్ల
గాఁ । జాలఁగనా సరస్వతిఁ బిశంగ రుచిన్ రచియించి
కంజజుం । బోలిని గెంపు చాయనది నొక్కటిఁ జేయఁ
డటంచు నర్జునుం । డాలమునం దసృగ్ఝరు లనంతము
లంబఱపెన్శరంబులన్ ॥ (౧౬౩)

చ॥ ఇనజుఁడు వాతెనాశకుని యేగఁగదిగ్భ్రమనొం
దెఁదత్సురియో । ధనుఁడు మహాతపత్ర రహితత్వముఁ జెం
దెగురుండు వీతకే । తనత వహించెఁ దత్సుతుఁడు ధన్వ
విహీనతఁ గాంచె నల్లశాం । తనవుఁడు మూర్ఛ లెన్బలవి
తానముమానము గోలుపోవఁగన్ ॥ (౧౬౪)

క॥ నారదుఁడు దివినిగవ్వడి ।
పోరుంగనిహాస్తపూర్ణ ముద్బాష్పములన్ ।
వారకసల్పెనుఁ బ్రీత ।
మ్మారఁగనాహ్నికపుకృత్యమతి తృప్తుండై ॥ (౧౬౫)

గీ॥ విస్మయాంబోధి శశియగువిజయువిక్ర।
మంబుగనికని యమరీకదంబకంబు।
తోడజతగూడితొల్లిటి మోడివీడి।
యూర్వశీకాంతదివిఁ దలయూఁచెనపుడు॥ (౧౬౯)

ఉ॥ ఆనరుబాణసంతతికినంగ మొసంగిదినంబుఁజేర
సుశ్రీనరుదెంచు వీరులవరించు సురీకర మాలి కాలికిఁ
సూన ములన్నియు న్నమయ సుందరపల్లవ జాలమిచ్చి
యెం। తేనితుపత్వ మొందె నమరేంద్రుని కల్పకశా
ఖయయ్యెడన్ ॥ (౧౭౦)

శా॥ ఆదిత్యుల్కుసుమంబులన్ గురియఁగానయ్యాజు
నుండాత్మబా। హ్వాదగ్రస్థితి మోహ నాస్త్రము రిపు
వ్యూహంబుపై నేయనెం। తేదర్పం బటుడించియుద్ధకలి
తోజ్జృంభశ్రమం'బూడనో। నాదైన్యంబుననిద్రఁజెందెఁగు
రుసేనాసంచయం బంతయున్॥ (౧౭౧)

వ॥ పదంపడి విచ్చ్యందు సభా భవనంబునందన
మచ్చకంటి యొచ్చెంబున కెనయగు ఫలం బిచ్చుటఁ
బగఱకీ నిచ్చంబోలె నుత్తరచేఁ గురు సత్త్ములపరి
ధానంబు లాత్మా యత్తంబులు గావించి కొని యొజ్జలఁ

దొట్టి సజ్జనులయం దిప్పవలింటి నిద్దురయొప్ప దనిక ని కరం బునం బోలె వైళంబ సమ్మోహ నాస్త్రంబు బ్ర స్మరించిన ॥

గీ॥ కరముమూయంగనెట్టనై కానుపించు।
కనులు కెంగేలనులిమి యావెనుకం బలుచ।
నావులింతల చే నోరులారం దెఱచి।
కొడవుగా మేలుకనె సూడుదళములప్పుడు ॥ (౧౬౯)

ఉ॥ ముందుగమమ్ము నేసె నని మోదమునంబలె నాశు గంబులె। ల్లందయ మాని మాస్తురు గలంగంగం బద్దగు నిద్రనిచ్చె నేం। గందంగం బిమ్మటంబఱపె గవ్వడినన్న ని కిన్కం బూనెనాం। బొందుగం బద్దనిద్రనిడంబూనను వా రికి మోహనాస్త్రముల్ ॥ (౧౭౦)

చ॥ అరసివిరాటభూప సుతుండంబరముల్గొనిపోవన గ్నమై। పరంగు నిజాంగ ముంగని నృపాలుండు పూర్వ ము వేల్పు జేనికిం। కరులరుదారనాజిం దనుగట్టిగంగట్టి న ఘోష యాత్రయే। పరమశుభం బటంచుం దనభావము నందల పోసెనత్తఱిన్ ॥ (౧౭౧)

శా॥ నీరంధ్రంబుగ వెన్క-వేలుపు గముల్ నింగిన్ గ

షుంగ్రమ్మఁచ । న్నారీరత్నము లాననంబులు పిఱుందంద్రి ప్పఁగా నేరక । క్కారవ్యావళి నగ్నతం గని వెసఁ గాటం పునానఁ శుమా । స్సారంబూడఁగ నిందచేసి రనిమేషం బాస్వనేత్రద్వయిఁ ॥ (౧౪౨)

గీ ॥ వసనహీనాంగములఁ బడి భావలక్ష్మి ।
వలనఁ గలిగినభోగంబు దెలియనప్పుడు ।
పడగవలువలకొనలు కచ్ఛదములిడుచు ।
నరిగె నాత్మీయనగరికిఁ గురుచయంబు ॥ (౧౪౩)

వ ॥ అప్పు డక్కవ్వడి దిక్కులు పిక్కటిల్ల దేవదత్తం బొత్తి తనకోలలం బాలించు భూత వ్రాతంబు క్రొత్తనెత్తురు గ్రోలి కావించు కలకలంబు లాలించు తమకంబున నాఁగ మఱలఁ బిత్రు వనంబున కరిగి జమ్మికొమ్మల నిమ్ముగా నాయుధమ్ములు నిలిపి వీడు వెడలుచోఁ దోడ నరుదెంచిన గుణమ్ముల మమ్మునె యిమ్మాడ్కి నీయని గనీయక వంచించితని నిందించు తలంపునం బోలె దండం జేరినషండత్వ సారథ్యంబుల మగుడ నెనసి యుత్తాపత్యాసత్తముండు త్తరునకిట్లనియె ॥

చ ॥ ఎడసిన వొంద్రుకల్మొడువు మిమ్ములనెమ్మొగ్గమందు

జాలుగాఁ । దడిసిన బాష్పపూర్ణమును ద్రష్టలకెల్ల న
గోచరంబుగాఁ । దుమువుము బాహువందు ద్రోణతోడ శ
రాసనముంచు తేరియుం । దడఁగని కౌరవాంబర చయం
బుపయిన్వసియింపుముత్తరా ॥ (౧౭౪)

ఉ ॥ ధీరతఁగొమ్ము బందుగులు తెల్పుము వండిటు గెల్చి
నన్న చోఁ । బోర సమస్త కౌరవుల బింగడఁగించితి నేన
యందుగా । కారయఁ దల్లి మోహిల జనకాంతికముందును
మంత్రిసన్నిధిం । జేరిమదీయతత్వమును జెప్పకుమించుక
యేనిముచ్చటల్ ॥ (౧౭౫)

వ ॥ అని యీయనుపున నయ్యింద్రజుం డొయ్యనంబ
లికిన నియ్యకొని యుత్తరుండు రక్తసిక్త నేమికంబులై ప
గఱ చేటున్నకై తిఱుగు కోఱవుల తెఱంగునన్నెరయుకంఠ
చేఁ బరువడిఁజరియించునరదంబు నెక్కి ద్రోవంబోవమా
పుల గొరిజలవలన నెరసిన ధరాపరాగంబు జేష్పలఁగప్పి
నను గన్నులు వెఱచి మున్నున్న నపనేనియు సరకుగొనక
కురుకులజైత్రుండితండని సారెసారెకుంజారులునన్నుఁబౌ
రాసంజూచుచు వెనువెంట నేతేర నేకూబరుం డలకం
బోలె నిజపురంబుజొచ్చి సమ్ముండెండఁగలసి వందివాదిత్ర

ఘోషంబులు దండన్మ్రోయుచుకొన తండ్రి యొద్దం జేరు నవ
సరంబున ॥

క ॥ ఏదీపధూపపుష్పము ।
లాదివిరాటోపచార తాప్తి గనియెనో ।
యాదీపధూమసుమములె ।
సాధుప్రణుతోత్తరోపచారములయ్యెన్ ॥ (౧౭౬)

క ॥ ఉభయాసక్తి సికత్తకంకలు ।
సభనెఱింగిన సుతునిశత్రు జనబద్ధములా ।
నిభతుండసదృశబాహుల ।
నభిమతముగఁగాఁగిలించె నలవిరటుండున్ ॥ (౧౭౭)

గీ ॥ తండ్రిచెంగటనున్న యుత్తరకుఁ గ్రీడి ।
పుత్రుపెండిలిఁజేసెడు పూన్కిమంత్రి ।
వసనమనరథమునందలిపట్టవస్త్ర ।
మిచ్చెలలిఁదెచ్చిశాఁ నలిచ్చు మెచ్చుచుండ (౧౭౮)

ఉ ॥ తక్కినకోక లుత్తరుఁడు దద్దవిభాగము చేసి తల్లి
తో ।నక్కడనున్న కాంతలకు నందఱకిచ్చివిచిత్రవస్త్రము
ల్ । పెక్కులుపుట్టపేమగువ పిన్ననికొనునన్నచు నంబ

రం బెక్కటి మూసియున్న దొకటని యొసఁగఁడు యా
జ్ఞసేనికి౯ ॥ (౧౭౯)

వ ॥ అంత ॥

గీ ॥ కొలువునందున్న పాండుపుత్త్రులధనంజ ।
యేతరులనబ్బురంబునఁ బ్రీతిఁజూడ ।
కొడుకుశిరమ్మెటమూర్కొని కువలయేశుఁ ।
డర్ధ౯సింహాసనముఁజేర్చియునియెనిట్లు ॥ (౧౮౦)

క ॥ పాండవులవనికినిచియ ।
ఖండగతిన్మాఱులేక గ్రాలెడుకురుభూ ।
మండలవిభునకునీవా ।
కఖండవెమెడఁ బొడమినట్టిగడువైతిసుతా ॥ (౧౮౧)

గీ ॥ ఉత్తరకునఁగ్రొత్త యొజ్జనువెదకక ।
యుండసూతుఁగాచి భండనమున ।
నాతులకునుజన్మనక్షత్రగురునార ।
ఫలమునొసఁగరివులగెలిచితెట్లు ॥ (౧౮౨)

ఉ ॥ వేడుకలోల హస్తమున వీఁపుచుదట్టుచు సాగ
కాలపుం। బాడివచింపు మంచడుగు మాన్యునిఁ దంద్రిసి
జూచిశక్తితో। వ్రీడసమాఖ్యపూర మెదిరింపఁగలేక వెు
గంబుద్రిప్పితా। నూడనినేర్పునఁ బలుక నొగ్గెసుతుండతు

లో క్తివైఖరి॥ (౧౮౩)

గీ॥ నింగిపుడమియునిండుచునిండిపొంగు।
భూరిరవమరులశ్రోత్రములబొదలఁజేసి।
విపులతరమైనమామకవేగపటిమ।
మంతయునుజూపినాఁడభూకాంతమతియు॥ (౧౮౪)

క॥ దురమునన్నొరులెఱుఁగనిసూ।
తరథికపత్తిత్వములనదభ్రముగాఁగ।
విరచించితినేనొక్కఁడ।
ధరణీశ్వరపెక్కులేల తథ్యమువినుమా॥ (౧౮౫)

గీ॥ ధర్మరత యపార్థకర్మ మొక్కటియేని।
కలుగదయ్యెనాకుఁగదనభూమి।
వేడ్కతోఁబురస్థవిజయుఁడనై నేను।
పురికివచ్చినాఁడభూవరేణ్య॥ (౧౮౬)

వ॥ అనియీచెలువునంబలుకుచుపుడమిఱేనికొడుకును
నగుల నేర్పువిని జూదంబున నాదొర తన్ను మోఁదినం
దదీయ వేదన నేనియు గణియింపక కంకుండు నిరాతంకం
బుగ శిరఃకంపంబుచే మెచ్చుచుండిన పరాహ్న సూచక
విపుల శంఖరవం బాలించి నెమ్మనంబున సమ్మదంబు గ

న్నునమ్మను తేఁడుకొలువువారికి సెలవొసంగి సుతునితో
నిజసతీసౌధమ్మున కరుగుదెంచిన ॥

చ ॥ తనసహజాతు లేర్పినక తంబసు ధేష్ణకు నప్రుతే
గఁగా । ననిశము నీరుజేసినయ నాంగములందలి వృ
ష్టిసంపదన్ । బనుపడఁ జేయఁగానపుడపత్యవిలోకనలక్ష్మి
యెంతయున్ । దనరెపిఘఁడెకాత్మజ కృతంబగు నాగమ
నంబుపోలికిన్ ॥ (౧౮౭)

సీ ॥ ముఖునాఁడు వాంఛకుమారులతత్వంబు నందను
వలన నంతయుసునెఱిఁగి । చకితుఁడై సకుటుంబ సచివం
బుగాసభ కరుగుదెంచి విరాట ధరణిపాలుఁ । డితరాభి
ధానంబు లెనసినకతనచో యననొకేఁడుండను మొనయన
న్న । నిజవేసములతో సహజనగణ మెుసఁగఁగొల్వ వెలయు
ధర్మజు పావన నయనములను । ముదిమిఁ దెలుపెక్కియు
న్నతనదుశిరమున । జన్వనపుటంచరంతును సలిపెనఖిల।
పాపులద్ధృతి మూమోద భక్తితొసఁగి బాడితో నందఱి
నుగొనిచూచుచుండె ॥ (౧౮౮)

ఉ ॥ పాచికప్రేటుగాంచఁ గనుపట్టినకవ్వడికంటికెం
పుసం । జూచికరంబుఁజాల్గఁగఁ దాన్యవిరాటునినెమ్మన

మ్మునం । దేచినకప్పుదక్షిణపు టేలికపట్టిగాలంతి నవ్వ
నర్ । దోఁచినతెల్పునం దొలఁగఁ ద్రోచెను సంతసమొం
తయుండగన్ ॥ (౧౮౯

ఉ ॥ దేవకినందనుం డరుగు దేరఁగ విందులతోడఁ
గూడిమో । దావహుఁడైన మత్స్య వసుధాధిపుఁ డం
దఱఁజేర్చి యొంతయున్ । భావుకవాసరంబున ననంత
గుణాఢ్యనిజాత్మజాతనా । దేవవరేణ్య పౌత్రునకు దేవిని
గాఁగనొసంగెనిమ్ములన్ ॥ (౧౯౦)

ఉ ॥ వెన్నునితోడఁ బొందు పృథివీపతి పుత్రకులెల్ల
సౌబలుం । డెన్నఁగరాని మేల్పలిపె నిత్తఱి జూదముచే
తమమ్ములన్ । బన్నమునందఁజేసి ననుపల్కులుగల్గలటం
చునాతనిన్ । సన్నుతిసేయునట్టు లుపచారమొనర్చె విరా
టుఁడమ్మెయిన్ ॥ (౧౯౧)

గీ ॥ అలరమందారముఖ తరువులముదమ్ము ।
నందఁగాఁజేసి యామనినందనమ్ము ।
వెలువడినయట్లు వారిపాండవులకునధిక ।
ముదముఁబొదలించివిరటునిపురమువెడలె ॥ (౧౯౨)

ఉ ॥ సద్రమణీయ కీర్తిగుణ సాంద్రుఁడు మధులక

ష్ణయాచసం। పద్రమణీంద్రుఁడాజ్ఞయిడి మన్నన సేయఁగ
దుష్కవీంద్రగ। ర్వద్రుమవహ్ని సద్బిరుద రాజకులాం
బుధి జాతుఁడైన। శేషాద్రిరచించె నీకృతిమహా కవు
లారకృపన్ గ్రహింపుఁడీ॥ (౧౬౩)

గద్య॥ ఇది శ్రీముకుందచరణారవింద వందన రసానందమ
రంద తుందిల మానసేందిందిరుండు నశేష భాషా శేష
సారస్వత శేష శాస్త్రి ప్రియచ్ఛాత్రుండును బిరు
దరాజకుల కలశాంబోధి రాకాశశాంక వెం
కటాద్రి రాజపౌత్రుండును చెంగల్వరాజ
పుత్రుండును సుకవిజన విధేయుండు
నగు శేషాద్రినామధేయుండు రచి
యించిన చంపు విరాటపర్వం
బునందు సర్వంబు నేకా
శ్వాసము
సంపూర్ణము.

